పత్రికా ప్రకటన-1

# ట్రాఫిక్ ఫ్లో సజావుగా ఉండేటట్లు ఏర్పాట్లు చేయండి

**– కమిషనర్ హరినారాయణన్**

- వాచ్ హౌస్, వేమన మందిరం వద్ద ట్రాఫిక్‌పై శ్రద్ధ
- క్షేత్రపర్యటన సందర్భంగా రహదారులు, కూడళ్ల పరిశీలన
- చీఫ్ ఇంజినీర్ డా॥ పి.చంద్రయ్యకు సూచనలు
- ఎసిపి కె.ప్రభాకర్‌తో రోడ్లు, ట్రాఫిక్‌పై చర్చలు

**విశాఖపట్నం, అక్టోబర్ 29**: నగరంలోని వాచ్‌హౌస్, వేమన మందిరం వద్ద ట్రాఫిక్ ఫ్లో సజావుగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో భాగంగా శనివారం నగరంలోని వివిధ రహదారులు, కూడళ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. తదుపరి వేమన మందిరం వద్ద ట్రాఫిక్ రెగ్యులేషన్ నిమిత్తం డివైడర్లను ఏర్పాటు చేయాలని ఏసిపి కింజరాపు ప్రభాకర్‌ను ఆదేశించారు. ట్రాఫిక్ ఐలాండ్స్ ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చీఫ్ ఇంజినీర్ డా॥ వి.చంద్రయ్యను కమిషనర్ ఆదేశించారు. త్వరలో నగరంలోని ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలలో వాహనాలు సజావుగా ముందుకు సాగడానికి కావలసిన ఏర్పాట్లపై ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సత్వరం నివేదిక, తయారు చేసి అమలుకు సిద్ధం కావాలని కోరారు.

పర్యటనలో ఏసిపి కె.ప్రభాకర్, చీఫ్ ఇంజినీర్ డా॥ పి.చంద్రయ్య, ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**– పౌర సంబంధాల అధికారి**